


# నేనింక కథలు రాయను

వివస్యన్నెస్!

‘ఏరా అన్నయ్యా! అన్నిబొమ్మలు గీస్తావు కదా! ఏదైనా వో మాంచి అర్ట్ గీసి ఏ వీక్లీకయినా పంపించకూడదూ నాకే కనక బొమ్మలు గియ్యటంవస్తేనా ధన్ ధనమంటూ వీక్లీలన్నింటికీ తలోక బొమ్మగీసి పారెయ్యనూ. ప్చ్. కాని నాకు రాదుమరి.’

‘ఒరే తమ్ముడూ! ఇంట్లో అన్ని వెధవజోకులువేసి మమ్మల్నందర్నీ తెగ నవ్వించకపోతే ఏవైనా రెండు కార్టూన్లు



# తల నొప్పా?

# అనాసిన్

## నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.



ఒలింపియన్ ఫుట్ బాల్ ఆటగాడు నెవిల్ డిసౌజా అనాసిన్ వాడకందారు. 'నేను ఎల్లప్పుడూ అనాసిన్ దగ్గర ఉంచుకుంటాను'. అని అతను అంటాడు.


***బలీయమైనది*** ఎందువలనంటే ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలు అనాసిన్ ఎక్కువగా కలిగియున్నది. అందువలననే అనాసిన్ బాధనుంచి సత్వర నివారణ కలిగిస్తుంది.

***సురక్షితమైనది.***.. ఎందువలనంటే అనాసిన్ డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వంటిది. మీరు దానిని సురక్షితంగా పిల్లలకు గూడా ఇవ్వవచ్చును. అన్ని మందుల విషయంలో వలె, మీ పిల్లలకు దీని సరియైన మోతాదు కోసం మీ డాక్టరును సంప్రతించండి.

జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

**అనాసిన్**

**భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి**




Regd. User of TM, Geoffrey Manners & Co. Ltd.

వెయ్యకూడదూ?'

ఏమే అ~~న్యా! ఆ ముగ్గుల్లోట్టి గోడలు, వీధులు ..ంపెయ్యకపోతే వో కొత్త ముగ్గు కనిపెట్టి పత్రిక్కి పంపరాదూ!'

'ఇలారోజూ అన్నయ్యనీ, తమ్ముణ్ణీ, అక్కయ్యనీ సాధించినప్పుడు బాగానేవుంది కాని వోసారి అక్కయ్య' 'మమ్మల్నందర్నీ అనేబదులు నువ్వే వో కథ రాసిపంపించు. ఏదీ చెప్పడం అంత తేలిక్కాదు చెయ్యటం' అని అన్నప్పుడు నాలో రోషం ముంచుకొచ్చింది.

'ఏం నాకేం చేతకాదనుకున్నావా, ఏం? స్కూల్లో చదివేరోజుల్లో ఎస్సే రైటింగ్ ఫస్ట్ ప్రైజులన్నీ నావే' అన్నాను.

'అయితే రాయి కథ మరి గొప్ప లెందుకు?' కవ్వింపుగా అంది అక్కయ్య.

'చూసుకో కథ రాయలేకపోతే నాపేరు మార్చేసుకుంటా. ఆఁ' అన్నానే కాని నాకు నిజంగా కథ ఎలా రాయాలో ఛస్తే చాతకాలేదు, అప్పుడు తెలిసొచ్చింది నాకు కథలు రాయడమంటే కబుర్లు చెప్పడం కాదని. ఎంత ప్రయత్నించినా కాయితం మీద అక్షరం ముక్కపడలేదు, అక్కయ్యతో పందెం వేశాను. రాయలేకపోతే అనవసరంగా వాళ్ళముందర షేమవ్వాలి. కాని రాయడం రావడంలేదు ఎలా? ఎలా?

కాయితాలు నిండిపోతున్నాయి. పెన్నులో ఇంకు ఖాళీఅయిపోతోంది. కాలం ఖర్చయి పోతూంది. అయినా కాని నాకథకి తలా తోక తేలటంలేదు. అక్కడదిక్కడ ఇక్కడ దక్కడ గజిబిజిగా రాసేస్తున్నాను. చివరికి అంతా బొత్తుగా పెట్టుకుని చదివి చూస్తిని కదా... అంతా అయోమయంగా వుండి తల తిరిగిపోయింది అర్థంకాక. వెంటనే వాటిని ముప్పయ్యారు ముక్కలు చేసి కుంపట్లో పారేశాను.

ఇంక ఇలా కాదనిపించింది. కథలు రాయడానికి కొంత విజ్ఞానం, అనుభవం కావాలనిపించింది. అయితే ప్రస్తుతం నాకున్న కెపాసిటీ సరిపోదు. కొంత కాలం తప్పనిసరిగ్గా వెయిట్ వెయ్యాలి. గత్యంతరం లేదు. ఆగాలి.

రోజులు గడుస్తున్నాయి. అక్కయ్యా, అన్నయ్యా, చివరికి తమ్ముడు కూడా నన్ను ఆటపట్టించం ప్రారంభించారు. 'కథలు ఇంకేం అంది ఇదిగో రాసేస్తున్నా అంది ఇంత వరకు ఏవీ లేదు,' అంటూ. అయినా నేను రోషపడక మౌనంగా వుండిపోయాను. కొన్నాళ్ళయ్యేసరికి వాళ్ళు మరిచిపోయారు యీ గొడవ. కాని నాకు మరుపు లేదు.

ఇప్పుడు రాయగల్ననిపించింది. దేన్ని గురించి రాయాలా ? అని ఆలోచిస్తూ వో సాయంత్రం అరుగు మీద కూర్చున్నాను. ఇంతలో మా పక్కింట్లో కొత్తగా అద్దెకి వచ్చిన సుజాతమ్మగారు పలకరించింది 'ఏవండీ ఏం చేస్తున్నారంటూ.'

'అబ్బే, ఏం చేయటంలేదండీ! రండి ఇంట్లోకి. లోపల అమ్మా, అక్కయ్యా వున్నారు' అన్నాను.

'అహఁ లేదండీ. ఆయనొచ్చే టైమ యింది. పనంతా ఇప్పుడే అయింది. ఇంక వంట ప్రారంభించాలి' అంది సుజాత.

'అలాగా' అన్నాను మాటలు పొడిగించకుండా. ఆవిడ లోపలికి వెళ్ళిపోయింది. సుజాతని చూసేసరికి నాకు వాళ్ళ సంసారం గుర్తుకి వచ్చింది.

ఇద్దరూ చిన్నవాళ్లే. పిల్లల్లేరు. పెళ్ళయి రెండు సంవత్సరాలు దాటిందిట. హాయిగా ఏ చీకూ చింతా లేకుండా గడపాల్సిన జీవితాన్ని రోజూ గొడవ చేసుకుంటూ వుంటారెందుకో ? అందులోనూ అతను ఆఫీసునించి ఆలస్యంగా వచ్చిన రోజున ఆ గడబిడ మరికొంచెం ఎక్కువవుతుంది. ఎందుకో చచ్చేలా దెబ్బలాడుకుంటారు. పాపం! వాళ్లలో వాళ్లకెన్ని కష్ట నిష్టూరాలుంటాయో ఏమో? అయినా నా కెందుకని వాళ్ల ఆలోచన్లకి స్వస్తి చెప్పి లోపలికి పోయాను.

వోపిగ్గా కూర్చుని దీక్షగా కథ రాసి పత్రికకి పంపించాను. కొన్నాళ్లవరకూ నా కథ పడలేదు. నాకా కథ మీద ఆశ చచ్చింది. అది ఎక్కడో గోల్మాల్ అయి పోయిందనుకుని వూరుకున్నాను.

కాని కొన్నాళ్లకది ప్రింటయింది. నా ఆనందానికి కంతులేకపోయింది. అక్కయ్యకి, అన్నయ్యకి చూపించి వాళ్లవేపు వోసారి గర్వంగా చూశాను అప్పుడే నేనో పెద్ద రచయిత్రి నైపోయినట్టు ఫోజు పెట్టి. 'ఆఁ...గొప్పే లేవోయ్. ఎలాగ్గైతే చచ్చీ చెడి ఈ బోడి కథ రాశావ్ మహా' అన్నాడు అన్నయ్య.

'ఏవిటీ అన్నావు ?' అన్నాను గట్టిగా.

'అబ్బే, ఏం లేదు' అంటూ తప్పించుకున్నాడు అన్నయ్య.

అన్నయ్య అన్నట్టు అది చెత్త కథ అనడానికి నా మనసొప్పలేదు. ఏమంటే అది నేను చాలా ప్రయాసపడి రాశాను మరి.

రెండు రోజులు గడిచాయి.

ఆ మర్నాడు సాయంకాలం, అమ్మ ఆంజనేయస్వామి గుడి కెళ్ళింది. అన్నయ్య ఫ్రెండుతో కల్సి సినిమాకి పోయాడు. నాన్న గారు ఏదో పనిమీద వీధిలోకి వెళ్ళారు. తమ్ముడు ఆడుకునేందుకు పోయాడు. ఇంక ఇంట్లో అక్కయ్యా, నేనూ వున్నాం. అక్కయ్యేమో దిండు గలీబు మీద చేత్తో ఎంబ్రాయిడరీ చేస్తోంది. నేను విశ్వనాథ సత్యనారాయణగారి నవల 'వేయి పడగలు' చదువుతున్నాను దీక్షగా. ఇంతలో పక్కింట్లోంచి సుజాత గొంతు, ఆవిడ మొగుడు గొంతూ గడ బిడగా వినిపించాయి. అక్కయ్య తలెత్తి నా వైపు చూసింది. 'ఆఁ ఇది రోజూ వున్న భాగోతమేగా' అంటూ నా పుస్తకంలో తల దూర్చాను. కాని వాళ్ల గొడవలు తగ్గలేదు. నాకు చిరాకు కలిగింది. పుస్తకం మూసేసి గట్టిగా చప్పుడుచేస్తూ టేబిలు మీద పడేశాను.

## ఓం నమః శివాయః

కం: లాపేక్ష లేదులే
ఫాలాక్షా పాదాక్రాంతనై ప్రణమిన్నెదన్
ఫిరంగి గుండు బెదరన్
ఫీలయ్యే రకంకాము కైలాస గిరీశా!

కం: ఫుల కుసుమిత తరుణి వాణి
ఫూలునుగాను, గంగేశుని ముద్దులబిడ్డన్
ఫృ, గృతజ్ఞగల్గి చూతును
ఫ్రా, ఫ్రాటన పళుతిని బ్రతుకొమ్ము బహుకాలమున్.

కం: ఫేడౌట్ మని తప్ప వచ్చున్
ఫైలేకాలేదే ప్రతి సంవత్సరమున్
ఫొటోలో కెక్కె నా జయం.
ఫోనో గ్రాముంది, గ్రామఫోనుంది, నాకు బుద్ధుంది.

కం: ఫౌర్తు క్లాసులో కలిగె
ఫౌండేషన్ సినే పోసితయ్య నాయ్య
ఫండ మెంటల్ కాకొవయ్య
ఫః పక పక నవ్వెదర పిచ్చిగా వనితలే!

—రచయిత్రి: శ్రీమతి సరస్వతి గిరి

అక్కయ్య నాకేసి కోపంగా చూస్తూ 'ఏయ్! బుద్ధి లేదూ! నీ కోపాన్నంతా ఆ పుస్తకం మీద చూపిస్తావేం? అది ఏమాత్రం నలిగినా నాన్నగారిచేత నీకు అక్షింతలు తప్పవు చూస్కో' అంది.

అక్కయ్యన్న మాట నిజం. ఆ 'వేయి పడగలు' నాన్నగారి లైబ్రరీలోది. అది నలిగినా, చిరిగినా నాన్నారు చంపేస్తారను కుంటూ పుస్తకాన్ని జాగ్రత్తగా వోసా సర్ది వినుగ్గా 'మరి లేకపోతే ఇదెక్కడి గొడవే. వాళ్ళింట్లో వాళ్ళు కొట్టుకొ చచ్చినా మనకేం? ఇలా పక్కవాళ్ళ


రెమ్‌కో మీ కోసం ప్రవేశపెట్టుతున్నారు.

**జనరంజని**

శక్తివంతమైన, దృఢమగు. 3-బ్యాండ్‌ల వాల్వ్ రేడియో.



రూ. 225/- మాత్రమే (పన్నులు అదనము)

ఆకర్షణీయమైన రూపము, ఇంతకంటె ఎక్కువ వెలగల అనేక రేడియోలతో పోల్చదగిన శబ్దము మరియు పనితనము. 4 వాల్వులు, ఆధునిక పర్యాయట్ కలది.

రెమ్‌కో

REMCO

రేడియో అండ్ ఎలెక్ట్రికల్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్
మైసూర్ రోడ్, బెంగుళూరు-26

మైసూర్, గోవా, తమిళ్‌నాడు, కరికాల్, మరియు పాండిచెరీకి డిస్ట్రిబ్యూటర్లు:
హెగెడె & కంపెనీ, బెంగుళూరు-9.

SISTA S-RR 191 TEL

ఇక్కడ డిస్టర్బెన్స్ కలిగిస్తేంటే ఎలా? ఆ మాత్రం సెన్సు తెలియక్కర్లా! పైగా ఇద్దరూ చదువుకున్నారు కూడాను. బోడి చదువులు' అంటూ తల రెండు చేతుల మధ్య పెట్టుకున్నాను. 'ష్. ఆలి పోటు, కూడా వస్తుంది.'

'అబ్బ. నెమ్మదిగా మాట్లాడు. నోరుంది కదాని అంత గట్టిగా నోటికొచ్చినట్టు మాట్లాడెయ్యటమేనా? వాళ్లు వింటే ఏమవుతుంది? మళ్ళీ ఇదో కొత్త గొడవా? ఏం ఖర్మ.' అంది అక్కయ్య.

నేను సమాధానం చెప్దామని అనుకున్నాను. కాని—

'ఇది మరి బావుంది. ఆ అమ్మాయేదో కథ రాసుకుంటే దానికిక్కడ మీరు భుజాలు తడువుకోడమెందుకు? మరీ సిల్లీగా మాట్లాడకండి. ఆ పిల్ల వింటే బావుండదు. అయినా మీరిలా తాగి తందానా లాడ్డం వరసేం నాకు నచ్చలేదు. రోజూ ఏదో ఒక గొడవ. ఒక్క రోజు కూడా మనశ్శాంతి వుండటంలేదు. ఛీ, పాడు కొంప.' సుజాత గొంతు ఖంగుమని వినిపించింది.

నేను నిశ్చేష్టురాల్నయ్యాను.

ఇదెక్కడ ఘోరం? రాయక రాయక నేను కథరాస్తే ఆ తాగుబోతు పాత్రని తనలా వూహించుకున్నాడు కాబోలు. అయినా అతని పేరుకూడ రామనాధమే నన్న సంగతి నాకు గుర్తేలేదు. కథలో రామనాధంలా ఇతనుకూడా తాగుతాడని నాకేం తెల్సు?

భుజంమీద మెత్తగా చెయ్యి తగిలింది. అక్కయ్య నుంచునివుంది 'ఇదేవిఁటే? విన్నావా?' అన్నాను.

'అదే నేను ఆశ్చర్యపోతున్నా' అంది అక్కయ్య.

సుజాత, మొగుడు; వాళ్లిద్దరి గొంతులూ తారాస్థాయికెళ్లి ఆగిపోయాయి. వెంటనే సన్నగా సుజాత ఏడుపుగొంతు వినిపించింది.

నేను ఉలిక్కిపడ్డాను 'అక్కా! అతను నాగురించి ఆవిణ్ణి కొడుతున్నాడు. నేవెళ్లి సర్ది చెప్పొస్తా!' అని గుమ్మంవైపు వెళ్లబోతున్న నన్ను గట్టిగా పట్టుకుంది అక్కయ్య.

'నీకేవన్నా మతిపోయిందా? మొగుడు పెళ్ళాలు కొట్టుకుచావనీ మధ్య నీకెందుకు? బావుండదు. నువ్వెళ్లకు అసలే అతను తలతిక్కమనిషి తాగుబోతూను.'

'అతన్ని మించిన తిక్క నాకూను అసలు రోజూ ఈగోల ఏవిటో తేల్చుకొస్తా.' అంటూ అక్కయ్య పిలుస్తున్నా ఆగకుండా సుజాత ఇంటికి పరిగెత్తాను.

'మీకు బుద్ధిలేదు వెధవ చిన్నవిషయం గురించి నన్ను మీరు చావబాదుతున్నారు. నావుసురు మీకు తప్పకుండా తగుల్తుంది.

'నోర్మూయ్ ఏం వాగావ్? నాకు నీ ఉసురు తగుల్తుందా? ఆఁయ్! ఛీ పాపిష్టిదానా!'

'అబ్బా! చచ్చిపోయానండోయ్!!

తలుపు దగ్గర నుంచున్న నేనింకే తాత్సారంచేస్తే లాభం లేదనిపించి భళ్ళున తలుపు తోశాను. తలుపు తెరుచుకుంది. అతను సుజాతని కొడదామని ఎత్తిన చెయ్యి నన్ను చూడగానే దించేశాడు. సుజాత ఒంటిమీద బట్టలు సర్దుకుంది.

'ఎక్స్‌క్యూజమీ!' అంటూ లోపల అడుగు పెట్టాను.

'ఎందుకొచ్చారిక్కడికి?' తీక్షణంగా చూస్తూ అడిగాడు.

అతని తీక్షణతని నేను లెక్కచెయ్యలేదు. ఆ తాగుబోతుతో వాదించడానికి సిద్ధపడే వచ్చానిక్కడికి.

నేను సమాధానం చెప్పేలోగా తిరిగి అతనే అన్నాడు.

'ఏం? ఇంకోకథకి ప్లాన్ వేసుకోడాని కొచ్చారా?' అతని గొంతులో వ్యంగ్యం స్పష్టమయింది నాకు.

ఏదో చెప్పుదామని ఒకడుగు ముందుకి వేశాను. గుప్పున కొట్టింది విస్కీవాసన. ఉక్కిరిబిక్కిరయ్యాను ఒక్కక్షణం. మరు నిమిషంలో తేరుకుని 'చూడండి మిస్టర్! మీరు పూర్తిగా అపార్థం చేసుకుంటున్నారు నన్ను' అన్నాను గంభీరంగా.

సుజాత గబుక్కున నాదగ్గిరకొచ్చి 'ప్లీజ్ మీరు వెళ్లిపొండి. అసలే ఆయన మూడ్ బాగాలేదు. మీ కథగురించి కానే కాదు మాగొడవ. అసలు కథ వేరేవుంది లెండి.' అంది దీనంగా.


నాకు సుజాతని చూస్తే చాలా జాలేసింది.

'ఏయ్ ముందు లోపలికిపద. చేసిన ఘనకార్యంవాలక ఇంకా ఆవిడగారితో గుసగుస లాడుతున్నావా? ఇంకా ఏం చెబుతున్నావే గురించి? నామొగుడు జులాయి వెధవ ఒట్టి తాగుబోతు ఇంకా......'

రానురాను అతని మాటలు స్వచ్ఛతని ఒదిలేస్తున్నాయి. నాకు పరమ అసహ్యం కలిగింది అతనిమీద.

అతనేదో వాగుతూ ఒక్కసారిగా సుజాత జుట్టు పట్టుకున్నాడు. సుజాత కెవ్వుమంది. నాగుండె జల్లుమందిభయంతో. ధైర్యంచేసి ఆమెకి అడ్డువెళ్లాను

'ఆగండి!' అన్నాను గర్జించి నట్టుగా.



ఆ క్షణంలో అతనికి నేనెలా కనిపిం చానో కాని రెండడుగులు వెనక్కివేసి ఆగి పోయి వింతగా నన్ను చూశాడు.

ఇదే అదననుకున్నాను. 'ఏం ఆడదంటే ఆటబొమ్మనుకున్నారా?'

'ఏ సిన్మాలోదండీ ఈ డైలాగూ?' నిర్లక్ష్యంగా నవ్వుతూ అడిగాడు. నేను ఒక్కనిమిషం బిత్తరపోయాను. ఈసారి గొంతుతగ్గించి చిన్నస్థాయిలో అన్నాను. 'మీరు విద్యావంతులు. సభ్యతా సంస్కారా లంటే తెలియని అజ్ఞానులు కారు. ఒకరికి చెప్పాల్సిన మీరే మరొకరిచేత పాఠాలు చెప్పించు కుంటున్నారు. ఇంతకంటె ఘోరం వుంటుందా? పశువుల్లాపడి కొట్టు కోడానికి పిచ్చివాళ్లుకారే? తెల్లారితే ఆఫీసుల్లోనూ, రచ్చబండలమీదా కూర్చుని లెక్చర్లు దంచుతూంటారే? మీ చదువంతా ఇలాగేనా వినియోగపరిచేది? అసలు ఆవిడ మీకు ఎంత పెళ్లాం అయినా మనిషిని మరోమనిషి కొట్టేహక్కు ఎవరిచ్చారు మీకు? భార్యాభర్తలు మీ గొడవేదో మీరు చూసుకోవాలిగాని పక్కవాళ్ళందర్నీ కూడా పోగుచేసు కుంటున్నారే? మేం భార్యా భర్తలం మా వి ష య ం మీ కనవసరం. అంటారా?! ఆల్ రైట్ మమ్మల్ని ఇబ్బంది పెట్టకుండా మీగొడవ మీరు పడండి, అంతేకాని ఇదేం బాగాలేదు. మంచిమనిషికో మాట. మంచిగొడ్డుకో దెబ్బట,'

ఆగి అతని మొహంలోకి చూసిన ఆశ్చర్యానికి అంతులేదు.

అతని కళ్లు వర్షిస్తున్నాయి. తల ఒంచుకున్నాడు.

'క్షమించండి! మీవ్యక్తిగత విషయాల్లో కలగజేసు కున్నందుకు' అన్నాను.

'లేదు లేదు మీరే నన్ను క్షమించాలి.

నేను వచ్చినపని అయిపోయినట్టుగా ఒక్కనిమిషం ఆగి ఇవతలి కొచ్చేశాను.

* * *

'ఆఁ...పెద్ద నీలెక్చరు విని అతను మారిపోయాడను కుంటున్నావా? అవన్నీ కల్లబొల్లి కన్నీళ్లు. అదంతా నటన. ఆయన సంగతి సుజాత నాకు చెప్పిందిలే!'

'లేదక్కా! నిజంగానే అతను మారాడు. నాకు నమ్మకం వుంది.'

'సరే మంచిదేలే' అంది అక్కయ్య.

'నాకా రాత్రంతా బలే నిద్ర పట్టే సింది. తెల్లారింది. నిద్ర మంచం మించి దిక్కుండానే అక్క చెప్పిన వార్త విని నిర్విణ్ణురాలయ్యాను.

సుజాత, మొగుడు రాత్రికి రాత్రే ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపోయార్ట. నాకు చెప్పలేని దిగులేసింది. 'ఛ. ఇదంతా వెధవది నా కథ మూలంచే వచ్చింది. నేనింక ఛస్తే కథ వ్రాయను.' అన్నాను.

'నీకేం పిచ్చా? వెర్రా? దానికీ దీనికీ సంబంధమేవిటీ? అయినా నేను చెప్ప లేదూ అతను తిక్కమనిషని?' అంది అక్కయ్య.

నా మొట్టమొదటి కథ ఇలా పరిణ మించడం నాకెంతో బాధ కలిగించింది. ●



FDSAS1664TE